ప్రజాశక్తి

మంగళవారం 14 నవంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

నాడు తండ్రి-నేడు తనయుడు!



- శంకుస్థాపనలకే పరిమితమైన వరికపూడిశెల
- రేపు మళ్లీ సిఎం జగన్ భూమిపూజ
- నిర్మాణం పూర్తయితే సాగర్ బ్యాక్ వాటర్‌తో లక్ష ఎకరాలకు నీరు
- పల్నాడులో 90 గ్రామాలకు తీరనున్న దాహార్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లాలో కీలకమైన వరికపూడిశెల ప్రాజెక్టుకు 70 ఏళ్లుగా కాగితాలకే పరిమితమైంది. నాగార్జున సాగర్ జలాశయం బ్యాక్ వాటర్‌ను ఉపయోగించుకుని నిర్మించే వరికపూడిశెల ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తే మాచర్ల, వినుకొండ నియోజకవర్గాల్లోని వెల్దుర్తి, దుర్గి,మాచర్ల, కారంపూడి, బొల్లాపలి, ప్రకాశం జిల్లా పుల్లలచెరువు,యర్రగొండపాలెం మండలాల్లో మొత్తం 1,04,463 ఎకరాలకు సాగునీరు, 90 గ్రామాలకు తాగునీరు అందుతుంది. వెల్దుర్తి మండలంలోని గంగలకుంట సమీపంలో నల్లమడ అటవీ ప్రాంతంలో ఈ ప్రాజెక్టు నిర్మించాల్సి ఉంది. ఈ ఎత్తిపోతల నిర్మాణానికి అనుమతి కోసం దాదాపు 40 ఏళ్లుగా ప్రజా ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. ఎట్టకేలకు ఈ ఏడాది ఏప్రిల్‌లో అనుమతి లభించింది. 44 ఎకరాల అటవీ భూమికి ప్రత్యామ్నాయంగా టైగర్ ప్రాజెక్టు కింద కేవలం 48 ఎకరాలు భూమి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దీంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి తెలిపింది. ఈ పథకానికి ఇప్పటివరకు అనేకమార్లు శంకుస్థాపనలు జరిగాయి. 1997లో అప్పటి సిఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. 2008 జూన్ 5వ తేదీన అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆ తరువాత 2018లో టిడిపి హయంలో మూడో సారి శంకుస్థాపన చేశారు. తాజాగా ఈనెల 15న సిఎం జగన్ మరోసారి పనులు ప్రారంభం కోసం శంకుస్థాపన చేయనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఈ మేరకు అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. సిఎం జగన్ పల్నాడు జిల్లాలో 2018లో జరిగిన పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే వరికపూడి శెల నిర్మిస్తామని హామీ ఇచ్చారు. జగన్ హామీతో స్పందించిన అప్పటి టిడిపి ప్రభుత్వం 2019 ఫిబ్రివరిలో రూ.1250 కోట్లతో టిడిపి హయంలోనే పరిపాలన ఆమోదంతో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత 2021లో మరో సారి పరిపాలన ఆమోదం ఇస్తూ జీవో ఇచ్చారు. ప్రస్తుతం మెగా ఇంజినీరింగ్ కంపెనీకి ఎత్తిపోతల పనుల నిర్మాణ బాధ్యతలను అప్పగించారు. ప్రస్తుతం రూ.1650 కోట్లకు అంచనాలు పెరిగాయి. ఇందులో తాజాగా రూ.340 కోట్లతో తొలి దశ పనులకు సిఎం జగన్ బుధవారం భూమిపూజ చేయనున్నారు.గత 70 ఏళ్లుగా ప్రజా ప్రతినిదులంతా ప్రతి ఎన్నికల్లో హామీ ఇస్తూనే ఉన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పల్నాటి ప్రజలకు సాగు, తాగునీటిఎద్దడి తొలగనుంది. కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావడంతో నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు కృషి ఫలిచింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ముఖ్య భాగాలైన పంప్ హౌస్, ప్రెజర్‌మెయిన్, బ్రేక్ ప్రెజర్ ట్యాంక్ మరియు ఇతర నిర్మాణాలు చేపట్టడానికి భూమి అటవీ ప్రాంతంలో ఉంది. ఇది రాజీవ్ గాంధీ వన్యప్రాణుల అభయారణ్యం, నాగార్జున సాగర్, శ్రీశైలం పులుల

2లో

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

సిఎం పర్యటనపై సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా/మాచర్ల

వరికపూడిశెల ఎత్తిపోతల పథకం శంకుస్థాపన నేపథ్యంలో పల్నాడు జిల్లా మాచర్లలో బుధవారం నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సోమవారం సమీక్షించారు. సభకు వచ్చే ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వస్తున్న వారికి సరైన సమయంలో అల్పాహారం, భోజన వసతిని ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల పార్కింగ్ విషయంలో సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు. విధులు కేటాయించిన అధికారులందరూ ఏకాగ్రతతో పని చేయాలన్నారు. గ్యాలరీలలో వచ్చే ప్రజానీకాన్ని క్రమ పద్ధతిలో ఆయా గ్యాలరీలలో కూర్చునే విధంగా ఆయా గ్యాలరీల ఇన్చార్జిలు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరా మరియు నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ కల్పశ్రీ, ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆర్‌డిఒలు శేషిరెడ్డి, రమాకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని సిరిగిరిపాడు వద్దగల వరికపూడిసెల ప్రాజెక్టు శంకుస్థాపనకు సిఎం రానున్న సందర్భంగా ఆ ప్రదేశం వద్ద, సభా ప్రాంగణం వద్ద భద్రత మరియు బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పరిశీలించారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కోకుండా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని నియమించి, ఎక్కడికక్కడ ట్రాఫిక్ డైవర్షన్స్ సూచించి, రాకపోకలకు అనువైన మార్గాలను సూచించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఎక్కడికక్కడ ప్రత్యేక బలగాలతో తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) రామచంద్రరాజు, గురజాల డిఎస్‌పి పల్లపు రాజు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రైలు పట్టాలపై సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతదేహం

అప్పులబాధతో ఆత్మహత్యగా అనుమానం

హత్యేనంటున్న కుటుంబీకులు

4లో

సంక్షేమానికి పెద్దపీట

మంత్రి మేరుగ నాగార్జున 2వ పేజీ

గుంటూరులో సిసి రోడ్లు ప్రారంభం

కుంచనపల్లిలో మైకు ప్రచారంలో డి.రమాదేవి, ఇతర నాయకులు

నష్టం చేస్తున్న విధానాలను తిప్పికొట్టండి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి
- ప్రజారక్షణభేరి బహిరంగ సభ జయప్రదం కోసం ప్రచారం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నరేంద్ర మోడీ, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి పిలుపునిచ్చారు. కుంచనపల్లిలో సిపిఎం నిర్వహించిన మైకు ప్రచారాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం

2లో

వేలాదిగా తరలేందుకు సిద్ధం

సిపిఎం గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-తాడేపల్లి, పల్నాడు జిల్లా

తాడేపల్లి సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

ఈ నెల 15న విజయవాడలో జరిగే ప్రజా రక్షణభేరి బహిరంగ సభకు గుంటూరు, పల్నాడు జిల్లాల నుండి వేలాదిమంది తరలిరానున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు తాడేపల్లిలోని సిపిఎం కార్యాలయంలో రామారావు విలేకర్లతో మాట్లాడగా, విజయ్‌కుమార్ ఒక ప్రకటన జారీ చేశారు. రామారావు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో ఇప్పటికే 150 మున్సిపల్ వార్డులు, 167 గ్రామాల్లో విస్తృత ప్రచారం, 300 గ్రూపు సమావేశాలు జరిగాయని వివరించారు. విజయవాడలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగే సభలో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ

2లో

నాడు తండ్రి-నేడు తనయుడు!

(మొదటి పేజీ తరువాయి)

అభయారణ్యంలో ప్రధాన ప్రాంతంగా ఉంది. నిర్మాణానికి అటవీ భూమి మార్పిడికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. గతంలో రెండుసార్లు బొల్లాపల్లి, దుర్గి, వెల్దుర్తి మండలాల్లో సాగునీటి సౌకర్యాలు సమకూర్చటానికి సవివరమైన బ్లాక్ లెవలింగ్ సర్వే నిర్వహణ, సవివరమైన ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్) రూపొందించారు. హైడ్రాలిక్ వివరాల రూపకల్పన, సిఎం అండ్ సిడి పనుల డిజైన్లు, మట్టి తవ్వకం, పని అంచనా, సవివరమైన ప్రాజెక్ట్ నివేదిక రూపకల్పనకు 1వ దశ పని నిమిత్తం ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల మేరకు గతేడాది సర్వే పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టుపై ఇప్పటి వరకు సిపిఎం అనేక పోరాటాలు చేసింది. ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు శాసన మండలి, డిఆర్‌సి, జిల్లా పరిషత్ వంటి అనేక ముఖ్యమైన వేదికలపై ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఎంతో పట్టుబట్టారు. ప్రభుత్వంపై వత్తిడి పెంచి కేంద్రం అనుమతి కోసం ఆయన కూడా జిల్లాకు చెందిన మంత్రి అంబటి రాంబాబు వద్ద పలుమార్లు వత్తిడి తెచ్చారు. ఎట్టకేలకు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా పనులు ప్రారంభంకు ఈనెల 15న సిఎం జగన్ పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టనున్నారు.

నష్టం చేస్తున్న విధానాలను తిప్పికొట్టండి

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్ర మోడీ నాయకత్వన అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెంచడం వలన నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. వ్యవసాయ రంగం మొత్తం నిర్వీర్యం చేసేందుకు, కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు మూడు నల్ల చట్టాలను మోడీ తెచ్చారని, అయితే వాటిని రైతులు తమ మహోద్యమం ద్వారా తిప్పికొట్టారని చెప్పారు. మతోన్మాద శక్తులు దేశంలో వివిధ మతాలు మధ్య చిచ్చుపెట్టాయని, మహిళల పైన దాడులు నిర్వహించటం, మహిళలపై అత్యాచారాలు జరగటం బిజెపి ప్రభుత్వ హయాంలోనే అధికమయ్యాయి అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన ఘటన బిజెపి పరిపాలన కు నిదర్శనంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలో సరైన ఉపాధి లేక పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తోందని చెప్పారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. ఒకపక్క ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం అమ్మి వేస్తుంటే వైసిపి, టిడిపి, జనసేనలు మోడీ భజన చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఈనెల 15వ తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియంలో అసమానతలు లేని, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజారక్షణ బేరి సభ జరుగుతుందన్నారు. సభకు అన్ని వర్గాల ప్రజలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, మధ్యతరగతి, సామాన్య ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మైకు ప్రచారం ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు, మెల్లెంపూడి, వడ్డేశ్వరం కొలనుకొండ గ్రామాల్లో సాగింది. రాష్ట్ర నాయకులు దయా రమాదేవి, సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, కె.శివరామకృష్ణయ్య, మండల కార్యదర్శి డి.వెంకటరెడ్డి, కుంచనపల్లి మాజీ సర్పంచ్ ఎ.సాంబయ్య, నాయకులు డి.శ్రీనివాసకుమారి, కె.యశోద, ఎ.రంగారావు, కె.వెంకటేశ్వరరావు, పి.కృష్ణ, బి.వెంకటేశ్వరరావు, బి.దశరథరెడ్డి, గోపాలరెడ్డి, కె.వెంకటయ్య, డి.రాజేంద్రబాబు, బి.ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం

ప్రజాశక్తి - గుంటూరు, పల్నాడు జిల్లా విలేకర్లు

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వాటిల్లిన రోడ్డు ప్రమాదాల్లో ఐదుగు మృతి చెందగా మరికొందరు గాయాలపాలయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండల కేంద్రానికి చెందిన అభి (21), కిషోర్ (19), ప్రేమ్‌కుమార్ ముగ్గురు స్నేహితులు. అభి హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తుండగా కిషోర్ గుంటూరు మిర్చియార్డులో ముఠా కార్మికునిగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో తెనాలిలో బంధువుల ఇంట ఉన్న ప్రేమ్‌కుమార్‌ను దీపావళి సందర్భంగా కలిసేందుకు అభి, కిషోర్ ఆదివారం రాత్రి తెనాలి వచ్చారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో ముగ్గురూ కలిసి తెనాలి నుంచి భట్టిప్రోలు వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. పట్టణంలోని చెంచుపేట వైపు నుంచి ఫ్లైఓవర్ ఎక్కిన తర్వాత బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీఒకట్టడంతో అభి, కిషోర్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. గాయాలపాలైన ప్రేమ్‌కుమార్‌ను స్థానికులు తెనాలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనా స్థలిని పోలీసులు పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం, కూచినపూడికి చెందిన దున్న రాజేశ్వరరావు (28) తెనాలి మండలంలోని కంచర్లపాలెంలో ఉంటున్నాడు. ఆదివారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై నందివెలుగుకు వ్యక్తిగత నిమిత్తం వెళ్లాడు. పని పూర్తయ్యాక తిరిగివస్తుండగా తెనాలి నుంచి నందివెలుగు వైపు ముగ్గురితో వస్తున్న మరో ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి ఢీకొంది. రాజేశ్వరరావు అక్కడికక్కడే మతి చెందగా మరో ద్విచక్ర వాహనంపైనున్న నందివెలుగు నాగమల్లేశ్వరరావు, మరో ఇద్దరు గాయపడ్డారు. వీరిని 108 సిబ్బంది ఆస్పత్రికి తరలించగా రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు.

రాజుపాలెం మండలం పెదనెమలిపురి వద్ద ప్రమాదానికి గురైన లారీ

తెనాలి మండలంలోని చావావారిపాలేనికి చెందిన నీల మోషె (55) ప్రమాదవశత్తు కాల్వలో పడి మృతి చెందాడు. ఆదివారం సాయంత్రం పొలానికి మందు చల్లే ట్యాంక్ రైతుకు ఇచ్చేందుకంటూ సైకిల్‌పై వెళ్లిన ఆయన ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టారు. సోమవారం ఉదయం చావావారిపాలెం శివాలయం ఎదురుగా ఉన్న కొత్త కాల్వలో పడి చనిపోయి ఉన్నాడని పోలీసులు గుర్తించారు. పని పూర్తయ్యాక ఇంటికి వచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు కాల్వలో పడి ఉంటాడని, తలకు రాయి తగలడంతో మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

పల్నాడు జిల్లా రాజుపాలెం మండలంలోని పెద్ద నెమలిపురిలోని పోలేరమ్మ గుడి వద్ద సోమవారం వాటిల్లిన ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. సిమెంట్‌లో కలిపే పౌడరు లోడును నెల్లూరు నుండి తెలంగాణలోని మట్టపల్లి సమీపంలో ఉన్న ఫ్యాక్టరీకి లారీలో తీసుకెళ్తుండగా వాహనం అద్దంకి - నార్కెట్‌పల్లి రహదారిలో పెదనెమలిపురి వద్దకు రాగానే టైరు పగిలింది. దీంతో వాహనం అదుపుతప్పి పల్టీకొట్టింది. ఝార్ఖండ్‌కు చెందిన డ్రైవర్ మహమ్మద్ సిద్ధిక్(27) అక్కడికక్కడే మతిచెందాడు. క్లినర్ అయిన అతని సోదరుడు గాయపడ్డంతో నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. సిద్ధిక్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లిలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

సంక్షేమానికి పెద్దపీట

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఇటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి ప్రగతి పనులను కూడా ప్రణాళికాబద్ధంగా చేపట్టి పూర్తి చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున చెప్పారు. నగరపాలకసంస్థ పరిధిలోని 39వ డివిజన్, ఉద్యోగనగర్‌లో నూతనంగా నిర్మించిన సీసీ మెయిన్ రోడ్డు, సైడ్ డ్రైన్లను మంత్రి మేరుగు నాగార్జున, ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మద్దాళి గిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. ఆర్ధిక ఇబ్బందులు వెంటాడినా కరోనా మహమ్మారి కలవరపరిచినా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మొదటి నుంచి కూడా అభివద్ధి కార్యక్రమాల అమలులో ఎక్కడా రాజీ పడలేదని అన్నారు. ప్రజలకు సంక్షేమం ఎంత అవసరమో, రాష్ట్రానికి అభివృద్ధి సైతం అంతే అవసరమని విశ్వసించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి జగన్ అని కొనియాడారు. సమతూకంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను ఒక మహా యజ్ఞంలా అభివృద్ధి చేస్తున్నట్ల చెప్పారు. లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి విషయంలో గుంటూరును రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. దశలవారీగా అభివృద్ధి చేసి గుంటూరు దశదిశ మార్చడమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగనగర్ మెయిన్

రోడ్డుకు మహర్దశ పట్టిందన్నారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ గుంటూరు నగరాభివృద్ధిపై గత ప్రభుత్వం పూర్తిగా అశ్రద్ధ చేసిందని, వైసిపి అధికారంలోకి వచ్చే నాటికి గుంటూరు నగరం పూర్తి అధ్వానంగా ఉందని అన్నారు. ఒక్క రోడ్డు కూడా సరిగా లేని స్థితి నుండి దశల వారీగా గుంటూరును ప్రగతి బాట పట్టించిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షేక్ జుమ్మాబీ మార్కెట్ బాబు, బి.రవీంద్రనాథ్, ఎన్.ఉమామహేశ్వరరెడ్డి, షఫి, మున్నా, ఎవిఎల్ మధు, పి.మోహనరావు పాల్గొన్నారు.

వేలాదిగా తరలేందుకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులు ఎస్.పుణ్యవతి, ఎంఎ గఫూర్‌తో పాటు రాష్ట్ర నాయకత్వం పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బిజెపి విధానాలపై ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు తాము జరిపిన క్యాంపెయిన్‌లో ప్రజలు చెప్పినట్లు తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, పోలవరం ప్రాజెక్టుకు నిధులు తదితర హామీలన్నీ నెరవేర్చకుండా తీరని అన్యాయం చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిన బిజెపి పట్ల వైసిపి, టిడిపి మెతక ధోరణి అవలంభించడం పట్ల ప్రజలు క్షమించరని చెప్పారు. జనసేన పార్టీ బిజెపి గూటికి చేరిందన్నారు. కేంద్రం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో వైసిపి అమలు చేస్తోందని, ప్రజలపై విద్యుత్ భారాల మోపారని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి రైతుల నడ్డి విరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక సూత్రాలకు వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని మార్చడానికి రిజర్వేషన్ల మీద సమీక్ష నిర్వహించడానికి బిజెపి పూనుకుందని విమర్శించారు. మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయడానికి పూనుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా టిడిపి బిజెపి పట్ల తన వైఖరిపై పునరాలోచించుకోవాలన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు విషయంలో మోడీ, అమిత్‌షా హస్తం ఉందని తెలిసినా ఆ పార్టీ బిజెపి పట్ల మెతక వైఖరి అవలంభించడం తమ ఉనికికే ప్రశ్నార్థకమని తెలుసుకోవాలన్నారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పర విమర్శలతో ప్రజా సమస్యలను గాలికొదిలేశాయన్నారు. ప్రజా సమస్యలే అజెండాగా సిపిఎం బస్సు యాత్రలు నిర్వహించిందని చెప్పారు. సమావేశంలో డి.శ్రీనివాసకుమారి, కె.కరుణాకరరావు, జి.సుబ్బారెడ్డి, జగన్, కె.మేరి, డివి భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

విజయ్‌కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రజల వద్దకు వచ్చే ఆయా రాజకీయ పార్టీల నేతలకు సిపిఎం ప్రజా రక్షణ భేరి రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్ర సందర్భంగా ప్రచురించిన ప్రణాళిక పత్రాలను చూపి ప్రజలు ప్రశ్నించాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి తన తొమ్మిదిన్నరేళ్ళ పాలనలో మాయ మాటలతో రాష్ట్రానికి ద్రోహం చేసిందని, ఆ పార్టీతోపాటు దానికి కొమ్ముగాస్తున్న పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని కోరారు. దేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని నిలిపారన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రజలపై భారాలు పెరిగాయని, ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఎన్నడూ లేని విధంగా యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అటువంటి చర్యలేమి తీసుకోకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలతో పాటు అన్ని రాష్ట్రాల్లో దళితులపై, ముస్లిములపై దాడులు, అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి రాష్ట్రాభివృద్ధిని గాలికొదిలి ఉద్యమాల గొంతు నొక్కడం, ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపడం వంటి చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు డి.శివకుమారి, సిపిఎం పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపికి రైతుల బాధలు పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలపై విద్యుత్,గ్యాస్, బస్, చార్జీలు, ఆస్తి, చెత్త పన్నులతో ప్రజల నడ్డి విరిచారన్నారు. సాధికార బస్సు యాత్రలో ఉన్న వైసిపి ఎమ్మెల్యేలు మంత్రులు కనీసం బస్సులో నుండి తొంగి చూసైనా రైతులు సాగు చేస్తున్న పంటల పరిస్థితి గురించి ఆలోచన చేయాలని, నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. ప్రజల కోసం సిపిఎం నికరంగా పోరాడుతోందని చెప్పారు. అందులో భాగంగా విజయవాడ బి.ఆర్.టి.ఎస్ ఫుడ్ జంక్షన్ వద్ద ఉదయం 10 గంటలకు ప్రదర్శన, 11 గంటలకు అజిత్ సింగ్ నగర్ ఎంబి ప్రాంగణంలో సిపిఎం బస్సు యాత్ర ముగింపు బహిరంగ సభ ఉంటుందని వివరించారు.

అగ్నిప్రమాదంలో రూ.60 వేల ఆస్తి నష్టం

టపాసులు పేలడంతో గృహోపకరణాలు దగ్ధం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమీప గృహంలో దీపావళి టపాసులు కాలుస్తుండగా చిరు వ్యాపారి ఇంట్లోకి మంటలు ఎగిసిపడి గృహోకరణాలు, తదితర వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఆదివారం చోటు చేసుకున్న సంఘటలో రూ.60వేలు ఆస్తినష్టం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక 16వ వార్డు శ్రీరాంపురంలో నివాసం ఉండే చిరు వ్యాపారి ఆత్మకూరి దుర్గారావు ఇంటికి సమీపంలో దీపావళి టపాసులు కలుస్తుండగా నిప్పురవ్వలు ఎగిసిపడడంతో ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదానికి దగ్ధం అయిన ఇంటిని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి సందర్శించి రూ. 15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబాన్ని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ

తరఫునుంచి నష్టపరిహారం నమోదు చేసి తగిన ఆర్థిక సహాయం చర్యలు తీసుకోవాలని నరసరావుపేట మండల తహశీల్దార్ ఆర్.వి రమణ నాయక్‌కు ఆదేశించారు. కార్యక్రమం లో వైసిపి మండల నాయకులు, కార్యకర్తలు, 16వ వార్డు ఇంచార్జ్, వివిధ శాఖలకు అధికారులు పాల్గొన్నారు.

నేడు ఓటర్ల సహాయ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ ఉదయం 11 గంటలకు గుంటూరు లోని జనచైతన్య వేదిక హాల్లో ఓటర్ల సహాయ కేంద్రాన్ని రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ , సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రారంభిస్తారని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మరియు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ జాయింట్ సెక్రెటరీ వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ రిజిస్టర్ ప్రొఫెసర్ ఎన్. రంగయ్య,విజయవాడ నగర పూర్వ మేయర్ డాక్టర్ జంద్యా ల శంకర్,రిటైర్డ్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ డాక్టర్ ఎంసీ దాస్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యదర్శి డి సోమ సుందర్ తదితరులు ప్రసంగిస్తారని పేర్కొన్నారు.స్వచ్ఛమైన ఓట్ల జాబితా రూపకల్పనకు, ఓటర్ల నమోదు ప్రక్రియలో లోపాలు నివారించడానికి,ఓటర్ల సహాయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా టోల్ ఫ్రీ నెంబర్ను వాట్సాప్ నెంబర్ ను డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఆవిష్కరిస్తారని వివరించారు

నేడు విజయశ్రీ హాస్పిటల్‌లో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలో ప్రముఖ విజయశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ దీపావళి సందర్భంగా నవంబర్ 14న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ హాస్పిటల్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ జనరల్ సర్జన్ డాక్టర్ యం.ప్రసన్నకుమార్ పాలంకి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్యశిబిరంలో ఉచిత గుండె పరీక్ష, షుగర్ టెస్ట్, నిర్వహిస్తామన్నారు. కావున నగర ప్రజలు, పిల్లలు, పెద్దలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తెనాలిలో దొంగల బీభత్సం - 5 షాపుల్లో చోరీ

వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో దొంగలు బీభత్సం సష్టించారు ఒకే రోజు రాత్రి వేళ ఐదు షాపులలో తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడ్డారు. స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్ సమీపంలో పట్టణ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక షాపు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు షాపులలో దొంగతనం జరిగింది సీసీటీవీ ఫుటేజ్‌లో ఒకే ఒక వ్యక్తి గడ్డపారతో తాళాలను షాపుల్లోకి ప్రవేశించినట్లు స్పష్టం అవుతుంది. అయితే షాపుల్లో ఉంచిన కొద్ది మొత్తం నగదు అపహరణకు గురైనప్పటికీ, ఒక్కరోజే 5 షాపులలో దొంగతనాలు జరగటంపై వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. షాపుల్లో చోరీ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సోమవారం సాయంత్రం వ్యాపారులను కలిసి విషయాన్ని తెలుసుకున్నారు. తక్షణమే విచారణ జరిపించాల్సిందిగా పోలీసులు ఆదేశించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. పోలీసులు రంగంలోకి దిగి ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

ఆందోళనకరంగా శాంతిభద్రతలు

పట్టణంలో దొంగతనం జరిగిన వ్యాపార కూడళ్లలో జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ పర్యటించారు. వ్యాపారులతో మాట్లాడారు. నష్టం వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ పట్టణంలో దొంగలు స్వైర విహారం చేయడం ఆందోళన కలిగిస్తుందన్నారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తులు, వాళ్ల ఉపయోగించిన ఆయుధాలను సైతం అక్కడే విడిచి వెళ్లడం దొంగల నిర్భీతికి నిదర్శనంగా ఉందన్నారు. పోలీసు వ్యవస్థలో రాజకీయాల ప్రమేయం ఉంటే పరిస్థితి ఇలానే ఉంటుందన్నారు. నేరాలు అదుపుకు పోలీసులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్యకర్తను పరామర్శించిన డేగల ప్రభాకర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త సోము బాలయ్య అనారోగ్యంతో ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందు తుండగా టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ సోమవారం పరామర్శించారు. బాలయ్య ఆరోగ్యంపై హాస్పటల్ వైద్యులతో ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ప్రభాకర్ భరోసా ఇచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కృషి చేస్తున్న బాలయ్య అనారోగ్యానికి గురి కావడం చాలా బాధకరమని, బాలయ్య అనారోగ్య సమస్య నుంచి తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాలయ్య ను పరామర్శించిన వారిలో తాడివాక సుబ్బారావు, బీరం వెంకటేశ్వర రావు,బీరం శ్రీనివాసరావు తదితరులున్నారు.

ప్రకటన

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు:వినుకొండ
ఐ.ఎ.నెం.765/2022 ఐ.ఎ.నెం.766/2022 అండ్ ఐ.ఎ.నెం.767/2022 ఓ.యస్.నెం.151/2018

బిట్వీన్:
సానాల పుల్లయ్య ...వాది
అండ్
ఇంకోలు మమ్మద్ ఖాసిం మరియు ఇతరులు ...ప్రతివాదులు

టు,
ఆర్-4: ఇంకోల్లు మస్తాన్ వలి తండ్రి లేటు మమ్మద్ ఖాసిం, మసీద్ బజారు, వినుకొండ
ఆర్-6: షేక్ సన్నీ, భర్త గఫూర్, గర్రె వారి వీధి, వినుకొండ
ఆర్-7: పఠాన్ మస్తాన్ భీ భర్త మమ్మద్, ప్రకాష్ నగర్, నరసరావుపేట
ఆర్-8: షేక్ కరీమున్నీసా భర్త మదీనా జానీ, ఇస్లామ్‌పేట, నరసరావుపేట
ఆర్-9: షేక్ ఆరీఫా భర్త హుస్సేన్, హనుమాన్ నగర్, వినుకొండ

పై నెంబర్ పిటిషన్ లోని రెస్పాండెంట్లుకు శ్రీ వినుకొండ కోర్టు వారి ద్వారా ఎన్నిపర్యాయములు నోటీసులు జారి చేసిననూ, మీరు నోటీసు తీసుకొనని కారణముచే శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.17-11-2023న ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయముగా గాని మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టునందు హాజరు కావలెనని మీకు ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. మీరు గాని శ్రీ వినుకొండ కోర్టు వారి ముందు హాజరు కానియడల శ్రీ కోర్టు వారు ఇందుపై నెంబరు దావాలోని పిటీషనర్‌లకు పరోక్షముగా తీర్పు ఇవ్వగలరని మీకు తెలియజేయ డమైనది. ఇందుపై నెంబరు పిటీషన్‌లో ఆర్.2, ఆర్.3 మరియు ఆర్.5 లను ఇదివరకే శ్రీ కోర్టువారు ఎక్స్‌పార్టీ చేసియున్నారు.

(శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా:17-11-2023

బత్తుల రమేష్,
9866408593
అనమునమూడి అజయ్ బాబు,
9440863275
న్యాయవాదులు, వినుకొండ.

IN THE COURT OF THE HON'BLE IVth.Addl. DISTRICT JUDGE :CUM: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL :: KURNOOL.
M.V.O.P. No.357/2018.

1. G. Durga Sathwik. And an Other.

Petitioners

VERSUS

1. B. Laxma Reddy.And 6 Others

Respondents

Respondent No. 1

1. B. Laxma Reddy, S/o B. Eswar Reddy, Major, Hindu, Owner of the vehicle, R/o H. No.9-145, Narayanapuram, Nadikudi Dachepalli, Guntur District - 522414.

Where as the petitioners has filed said case against you for compensation under M.V.Act. If you have any objections for the same may appear either in person or through advocate on 01-12-2023 at 10-30 A.M. before the said court, failing which the matter will be decided in your absence.

Sri.M.L.Srinivasa reddy,
Advocate for petitioner,
KurnoolDist. A.P.
CellNo. 9440290266

వరికపూడిశెలకు బడ్జెట్ కేటాయింపులు లేవు

వరికపూడిశెల శంఖుస్థాపనకు 3వ సారి శిలాఫలకం : బిజెపి

ప్రజాశక్తి - మాచర్ల : వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు బడ్జెట్ కేటయింపులు లేకుండా, టెండర్లు పిలవకుండా పనులకు శంఖుస్థాపన చేయటం వైసిపి ప్రభుత్వానికి చెల్లుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి కోటేశ్వరరావు అన్నారు. సోమవారం బిజెపి నాయకులు విలేఖరులతో మాట్లాడారు. గుమ్మడి కోటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఒక సారి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరో సారి ఇప్పటికే శంఖుస్థాపన చేసినట్లు గుర్తు చేశారు. నేడు తాజగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా 3వ సారి శంఖుస్థాపన, పనులు ప్రారంభం అంటున్నారని వివరించారు. అయితే వరికపూడిశెల ప్రాజెక్ట్‌కు ఇంత వరకు బడ్జెట్‌లో నిధులు కేటయించకుండా, టెండర్లు పిలవకుండా ఎలా పనులు ప్రారంభం చేస్తారన్నారు. 10 నెలల క్రితం బుగ్గవాగు మంచినీటి పథకానికి ఇలాగే శంఖుస్థాపన చేశారని ఇంత వరకు పనులు చేపట్టలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వలన అటవీశాఖ అనుమతులు ఆలస్యం అయినట్లు గుర్తు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మేడం రమేష్ మాట్లాడుతూ వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌పై రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారశైలికి బిజెపి తనదైన శైలిలో నిరసన తెలియజేస్తుందన్నారు. కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి నాసరయ్య, నాయకులు శెట్టి హనుమంతురావు, విజయ్‌కుమార్, ఓర్సు క్రాంతికుమార్, వెలిదండి శ్రీనివాసరావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, డి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మున్సిపల్ స్కూల్లో మళ్లీ చోరీ!

గ్యాస్ సిలిండర్ మాయం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని బ్యాంక్ కాలనీ మున్సిపల్ పాఠశాలలో ఆదివారం అర్ధరాత్రి గ్యాస్ సిలిండర్ చోరీకి గురైంది. గుర్తుతెలియని దుండగులు పాఠశాల తాళాలు పగలగొట్టి గ్యాస్ సిలిండర్ ను ఎత్తుకుపోయారు. అక్టోబర్ 8న ఇదే పాఠశాలలో గ్యాస్ పొయ్యి సిలిండర్ చోరీకి గురైన విషయం విధితమే. పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే తిరిగి చోరీ జరిగిందని విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇంటి ముందు వాహనానికి నిప్పు

ప్రజాశక్తి - తెనాలి : ఇంటి ముందు నిలిపిం చిన వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసిన ఘటన స్థానిక చెంచుపేటలో జరిగింది. మాజీ ఎమ్మెల్యే రావి రవీంద్రనాథ్ వీధిలో ఉండే బాధితుడు పొట్లూరి శ్రీను వెల్లడించిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఇంటి బయట బండి పార్క్ చేసి ఇంట్లోకి వెళ్లానని, అర్ధరాత్రి వేళ వాహనం తగలబడుతుందని స్థానికులు కేకలు వేయటంతో బయటకు వచ్చి మంటలు ఆర్పినట్లు తెలిపారు. అనుమానస్పదంగా ఆ వీధిలో కొంత మంది యువకులు తిరుగుతున్నారని వారే చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు.

మంగళగిరిలో అల్లరిమూకల ఆగడాలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి కొప్పురావు కాలనీలో రాత్రి 7గంటల నుండి అర్ధరాత్రి 1 గంట వరకు కొంతమంది యువకులు 11 వ సచివాలయం దగ్గర నడి రోడ్ పై మద్యం సేవించే అడ్డగా చేసుకొని మద్యం తాగుతూ, గంజాయి సేవిస్తూ అక్కడ స్థానిక మహిళల పై, వృద్ధుల పట్ల అసభ్య పద జాలం తో అనుచితంగా ప్రవర్తిస్తున్నారు. వృద్ధులపై, ఆడపిల్లలును కామెంట్స్ చేస్తూ వేధిస్తున్నారు అని కొప్పురావు కాలనీ వాసులు మంగళగిరి డి.ఎస్.పి, మంగళగిరి సిఐలకు ఫిర్యాదు చేశారు. దీపావళి పండుగ రోజు కూడా టపాకాయలను ఉద్దేశపూర్వకంగా ఇళ్లల్లోకి, మహిళల పైకి యువకులు విసిరారని స్థానికులు తెలిపారు. ఈ విషయాన్ని నిలదీసిన పెద్దవారిపై భౌతిక దాడి చేశారు. మంగళగిరి సీఐ మల్లికార్జున రావు సంఘటన స్థలానికి వచ్చి విచారణ చేసారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండల పరిధిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు, మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయిన సంఘటన జరిగింది. మేడికొండూరు ఎస్ఐ మధు పవన్ తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు నెహ్రూ నగర్ పదవ లైన్ కు చెందిన పోలా నారాయణ తన కుటుంబీకులు మూర్తి, లక్ష్మీ, గోవిందమ్మతో కలిసి తనకు గల ఆటోలో సత్తనపల్లిలో ఒక కార్యక్రమానికి హాజరై, తిరుగు ప్రయాణం సత్తనపల్లి నుండి గుంటూరు వెళుతుండగా మార్గమధ్యంలో మేడికొండూరు మండలం గుండ్లపాలెం గ్రామ సమీపమునకు వచ్చేసరికి ఆటో మందు వెళుతున్న కారు డ్రైవర్ షడన్ బ్రేక్ వేయడంతో వెనుక ఉన్న ఆటో కారుకు గుద్దుకోవడంతో ఆటో పల్టీ కొట్టి ఆటోలో ప్రయాణిస్తున్న మిగతా ముగ్గురు వ్యక్తులు కిందపడినారు. ఆటో నడుపుతున్న నారాయణకు తీవ్ర గాయాలు కాగా మిగిలిన వ్యక్తులకు చిన్నచిన్న గాయాల అయినవి. గాయపడిన వ్యక్తులను 108 వాహనం సహాయంతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ మధు పవన్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భవనాన్ని ఖాళీ చేయకుంటే నిరవధిక ధర్నా

మంత్రి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం భవనం కింది గదుల్లో అద్దెకుంటున్న పయనీర్ ఆటోమొబైల్ షాపు వారు కాలపరిమితి దాటిన దృష్ట్యా వెంటనే ఖాళీ చేయకుంటే భవన ఎదుట బుధవారం ధర్నా చేస్తామని అసోసియేషన్ సభ్యులు హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం అసోసియేషన్ కార్యాలయంలో విలేకర్లతో అసోసియేషన్ అధ్యక్షులు, గౌరవాధ్యక్షులు బొట్టు రామారావు, ప్రతాపరెడ్డి మాట్లాడారు. భవనంలోని కింద గదులను పయనీర్ ఆటోమొబైల్ షాపునకు 2006 నుండి 12 ఏళ్లపాటు నామమాత్రపు అద్దె రూ.500 లీజు జగ్రిమెంటుతో జవ్వాది సీతారామయ్యకు ఇచ్చామని, ఆయన మరణానంతరం 2017 నుండి మూడేళ్లపాటు (2019 వరకు) అతని సోదరుడైన సాంబశివరావు (గాంధీ)కు అదే అద్దెను ఖరారు చేసి లీజు అగ్రిమెంటు ఇచ్చామని తెలిపారు. లీజుకాలం పూర్తయిన తర్వాత షాపును ఖాళీ చేయాలని తాము పలుమార్లు కోరినా వారు కాలయాపన చేస్తున్నారని అన్నారు. తాము పై అంతస్తులోకి రావడానికి ఇబ్బందులు పడుతున్నామని, కింది గదులను ఖాళీ చేస్తే కార్యాలయాన్ని అక్కడికి మార్చుకోవాల్సి ఉందని చెప్పారు. ఇదే విషయాన్ని లీజుదారులతోపాటు మంత్రి రాంబాబు దృష్టికి తీసుకువెళ్లినా, ఆయన వారిని పిలిపించి మాట్లాడినా ఫలితం లేకపోయిందని అన్నారు. ఆ షాపు యజమాని ఆ గదులను ఖాళీ చేయకపోగా అతన్ని బెదిరిస్తున్నట్లు లీగల్ నోటీసులు ఇప్పించారని, కేసు పెడతానంటూ భయ పెడుతున్నారని వాపోయారు. ఈ నేపథ్యంలో సభ్యులందరం 15న నిరవధిక ధర్నాకు దిగుతున్నామని, తమకు అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రముఖులు మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.పురుషోత్తం, ట్రెజరర్ మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు చంద్రయ్య, సభ్యులు పాల్గొన్నారు

సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు మృతి

ప్రజాశక్తి - వినుకొండ

నూజెండ్ల మండలం కంభంపాడుకు చెందిన సిపిఎం నాయకులు ఎండ్లూరి వెంకటేశ్వర్లు (70) ఆదివారం రాత్రి మృతి చెందారు. భౌతికకాయాన్ని నాయకులు సోమవారం సందర్శించి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బొల్లినేని కొండయ్య మాస్టారు మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా వెంకటేశ్వర్లు పని చేశారని, సిపిఎం నిర్వహించిన అనేక పోరాటాల్లో ఆయన కీలకంగా వ్యవహరించారని అన్నారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు యువజన, రైతు, కార్మిక సంఘాల్లో పనిచేశారని గుర్తు చేవారు. సిపిఎం కార్యదర్శిగా అనేక సమస్యలపై పోరాటాలు చేశారన్నారు. ఇటీవల కాలంలో ఆయన భార్య ధనలక్ష్మి మృతి చెందడం, తర్వాత 12 రోజుల్లోనే వెంకటేశ్వర్లు మరణం బాధాకరమన్నారు. నివాలులర్పించిన వారిలో సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు కె.హనుమంత్‌రెడ్డి, నాయకులక కె.శివరామకృష్ణ, ఆశీర్వాదం, సుబ్బారావు, రామారావు, సత్యనారాయణ ఉన్నారు.

సత్తెనపల్లిలో దీపాల ముగ్గు వద్ద నాయకులు

అమరావతి మండలంలో పునాది దశలోనే నిలిచిన జగనన్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న నాయకులు

రేపు సిపిఎం ప్రజారక్షణ భేరి బహిరంగ సభ

సత్తెనపల్లిలో దీపాలతో ముగ్గులు - మాచవరంలో పోస్టర్ ఆవిష్కరణ - అమరావతి మండలంలో కరపత్రాల ప్రచారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

విజయవాడలో బుధవారం నిర్వహించే సిపిఎం ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు దీపావళి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయం ఆవరణలో ఆదివారం రాత్రి ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని పూలతో అలంకరించి దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు కార్యదర్శి డి.విమల, పి.మహేష్, నాయకులు జి.ఉమశ్రీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి ఎండగట్టేందుకు సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలు, పాదయాత్రలు నిర్వహించిందని చెప్పారు. కేంద్రంలోని మోడి ఆడించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆడుతున్నారని, ఆస్తి పన్ను, చెత్త పన్ను విపరీతంగా పెంచారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతోందని, విశాఖ ఉక్కును జిందాల్ కంపెనీకి కట్టబెట్ట పూనుకుందని అన్నారు. కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలను ప్రైవేటీకరించడంతో నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమవుతుందని, చదువు పూర్తయిన వారికి ఉద్యోగాలు రాక వారి పరిస్థితి అగమ్య గోచరంగా ఉందన్నారు. ఈ విధానాలన పై రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ఒక్క మాట కూడా మాట్లాడకపోగా బిజెపికి వంత పాడుతున్నాయని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో సిపిఎం నిర్వహించే పోరాటాల్లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని కోరారు.

మాచవరంలో బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మాచవరం

సభ జయప్రదం కోసం స్థానిక సిపిఎం కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనలో దేశం అస్తవ్యస్తంగా తయారైందని, బిజెపి రాష్ట్రాల్లో మైనార్టీలకు భద్రత లేకుండా పోయిందని చెప్పారు. రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలను విస్మరించి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు నామమాత్రంగా తయారయ్యాయని, కార్పొరేటర్ ఆస్పత్రుల దోపిడికి సామాన్యుడు బలైపోతున్నారని అన్నారు. విద్యుత్ ఛార్జీలు నిత్యవసర ధరల పెంచి సామాన్యుడిపై మోయలేని భారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో జనసేన జతకట్టడం ద్వారా ఆ పార్టీ కూడా రాష్ట్రానికి ద్రోహం చేస్తోందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీలు పెంచినప్పుడు పోరాడి తిప్పికొట్టామని, అదే తరహా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎలిశెట్టి బ్రహ్మ నాయుడు, సైదా, బుల్లబ్బాయి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

పంటలకు మద్దతు ధరలు దక్కక రైతులు, నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు అన్నారు. విజయవాడలో బుధవారం నిర్వహించే సిపిఎం ప్రజారక్షణ భేరి బహిరంగ సభ జయప్రదం కోసం మండలంలోని నరుకుళ్లపాడు, అమరావతి, ఎండ్రాయి, లేమల్లె, ఉంగుటూరు, కర్లపూడి, శావపాడు, పెద్దమద్దూరు తదితర గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. రవిబాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక సామాన్యుల బతుకు భారమైందని, ప్రజలను విస్మరించి కార్పొరేట్లకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. దీనికితోడు ప్రజల్లో కుల, మత చిచ్చు పెడుతున్నారని, అయితే బిజెపి విధానాలకు రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన వత్తాసు పలుకుతున్నాయని, ఈ కుట్రలను ప్రజలంతా ఐక్యంగా తిప్పికొట్టాలని కోరారు. ప్రత్యామ్నాయ రాజకీయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సిపిఎం చేస్తున్న కృషిలో కలిసి రావాలన్నారు. ఇందులో భాగంగా విజయవాడ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్న జగనన్న ఇళ్ల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉందని విమర్శించారు. అమరావతిలోని జగనన్న కాలనీలో వెయ్యి కుటుంబాలపైగా స్థలాలిచ్చినా 20లోపే ఇళ్లు పూర్తయినట్లు తెలిపారు. లే అవుట్‌లో మౌలిక సౌకర్యాలైన వీధిలైట్లు, రహదారి, తాగునీరు లేవని చెప్పారు. ఇంటి నిర్మాణానికి ఇస్తున్న రూ.1,80,000 చాలక లబ్ధిదార్లు అప్పుల పాలవుతున్నారని, కనీసం రూ.5 లక్షలైనా ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పైగా అమరావతిలోని జగనన్న కాలనీ కృష్ణానది ముంపు ప్రాంతమని, ఇక్కడ ఇవ్వడం అంటే పేదలను చిన్నచూపు చూడడమే అని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు నందూరి వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.

రైలు పట్టాలపై సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతదేహం

అప్పులబాధతో ఆత్మహత్యగా అనుమానం - హత్యేనంటున్న కుటుంబీకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా/రొంపిచర్ల

క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటుపడి అప్పులపాలైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి చివరకు రైల్వే పట్టాలపై మృతి చెందారు. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. రొంపిచర్ల మండలం అలవాల గ్రామానికి చెందిన బద్దూరి గంగిరెడ్డి (32) మృతదేహం నాదెండ్ల మండలం సాతులూరు రైల్వే స్టేషన్ సమీపంలో పడి ఉండడంతో రైల్వే పోలీసులు గుర్తించి మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా ఆసుపత్రి తరలించారు. బద్దూరి చిన్న లింగారెడ్డి, కోటేశ్వరమ్మ దంపతుల కుమారుడైన గంగిరెడ్డికి ఏడాదిన్నర క్రితం వివాహమైంది. మృతునికి 11 నెల పాప ఉంది. నాదెండ్ల మండలం తూబాడులోని అత్తవారింటికి, తల్లిదండ్రులు వద్దకు వచ్చి వెళుతూ నరసరావుపేటలో గది అద్దెకు తీసుకుని ఉద్యోగం చేస్తున్నారు. క్రికెట్ బెట్టింగ్‌లు వేస్తున్న నేపథ్యంలోనే రూ.40 లక్షల మేర అప్పుల పాలయ్యాడు. అప్పుల ఒత్తిడి తట్టుకోలేక ఆదివారం రాత్రి సాతులూరు వద్ద ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నరసరావుపేట రైల్వే సూపరింటెండెంట్ కుమారరాజా ఫిర్యాదు మేరకు రైల్వే పోలీఉలు కేసు నమోదు చేశారు. మృతదేహానికి సోమవారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబానికి అప్పగించారు. ఇదిలా ఉండగా గంగిరెడ్డికి అప్పులిచ్చిన వారు తరచూ అలవాల గ్రామంలోని మృతుని తల్లిదండ్రుల వద్దకు వచ్చి వెళుతుంటారని, స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకునేదని సమాచారం. ఇటీవల తమ కుమారుడు ఫోన్ చేసి జాగ్రత్తగా ఉండాలని, రాత్రి సమయంలో తలుపులు గడియ పెట్టుకోవాలని చెప్పేవాడని మృతుని తల్లి చెబుతున్నారు. తమ కుమారుణ్ణి హత్య చేసి రైలు పట్టాలపై పడేసి ఉంటారని, దీనిపై విచారణ చేసి దోషులను శిక్షించాలని కోరుతున్నారు.

మృతుడు గంగిరెడ్డి (ఫైల్)

ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయండి

సిపిఎం నాయకుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

సిపియం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కాకుమాను మండలంలో ప్రచార జాతాను సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రం విడిపోయి పది సంవత్సరాలు అయినా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదని, విభజన హామీలు అమలు చేయలేదని అన్నారు. రాష్టానికి అన్యాయం చేసినా రాష్టం లోని అధికార వై.సి.పి.,ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు, జనసేన కేంద్రం లోని బి.జె.పి.కి వత్తాసు పలకడం సిగ్గుచేటని, రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుందని అన్నారు. కేంద్రంలోని బి.జె.పి.ప్రభుత్వ రంగ సంస్తలను కార్పొరేట్లకు, అదానీ అంబానీలకు కారు చౌకగా కట్టబెడుతుందని అన్నారు దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టే ఆర్.ఎస్.ఎస్.విధానాలను తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బైరగాని శ్రీనివాసరావు, కాకుమాను, పెదనందిపాడు మండల కార్యదర్శులు కందుల శ్రీనివాసరావు, దొప్పలపూడి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక గుజ్జనగుండ్ల సెంటర్‌లో పార్టీ నాయకులు సోమవారం ప్రచార పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుజ్జనగుండ్ల శాఖ కార్యదర్శి షేక.ఖాళింవలి, సిపియం నాయకులు ఎస్.కె.బాషా, బి.సత్యనారాయణ, మౌలాలి, గాలిబ్, రామయ్య, అప్పారావు, సైదా తదితరులు పాల్గొన్నారు స్థానిక వెంకటాద్రిపేటలో సిపియం నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపియం నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్:

15 విజయవాడ బహిరంగ సభ జయప్రదం చేయాలని కోరుతూ చిన్న కాకాని గ్రామంలో మైక్ ప్రచారం నాయకులు వి పూర్ణయ్య ,కాజ శంకర్రావు, బ్రహ్మయ్య తదితరులు నిర్వహించారు. మంగళగిరి రూరల్ మండలం చిన్న కాకాని గ్రామంలో విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేయడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ చిన్నకాకాని రెండవ శాఖ కార్యదర్శి కాజశంకర్రావు, వి. పూర్ణయ్య, కుక్కమల్ల ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి: మంగళగిరిలో విస్తత ప్రచారం జరిగింది. పాత బస్టాండ్ సెంటర్లో ప్రచార కార్యక్రమాన్ని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్యా మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జె వ రాఘవులు, పి బాలకష్ణ, సిపిఎం నాయకులు షేక్ జానీ భాష, టి శ్రీనివాసరావు, ఎన్ వెంకటేశ్వరరావు, వివి జవహర్లాల్, ఎస్ గణేష్, పాల్గొన్నారు.

రత్నాల చెరువులో సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, ఎం చంద్రశేఖర రావు, జై శివ బాగున్నారాయణ, ప్రచారం నిర్వహించారు. మెయిన్ బజారులో ఐతా కార్మికులతో సమావేశం లో సిపిఎం సీనియర్ నాయకులు జేవి ాఘవులు మాట్లాడుతూ విజయవాడలో జరిగే బహిరంగ సభకు ముఠా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రజాశక్తి తెనాలి: సీపీఎం ఆధ్వర్యంలో జరుగుతున్న భారీ భహిరంగ సభకు తరలి రావాలని కోరుతూ గ్రామ గ్రామాన పార్టీ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా నాయకులు ఎన్. భావన్నారాయణ, తెనాలి ఏరియా కమిటీ కార్యదర్శి కె.బాబుప్రసాద్ మండలంలోని అంగలకుదురు, కోపల్లే, గుడివాడ, నంది వెలుగు కొలకలూరు గ్రామాలలో పర్యటించి బహిరంగ సభ కరపత్రాలను ఇంటింటికి పంచారు.

ప్రజాశక్తి-తాడేపల్లి: అసమానతల్లేని అభివృద్ధి కోసం సిపిఎం కృషి చేస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుల ఎం.సూర్యారావు, సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు కొట్టె కరుణాకరరావు, డి.శ్రీనివాసకుమారి, కె.బాబూరావు, డి.విజయభాస్కరరెడ్డి, కె.మేరి, వై.బర్నబస్, తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ : మండలంలోని తాడికొండ పొన్నెకల్లు గ్రామాలలో పర్యటించి ఈనెల 15వ తేదీన విజయవాడలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ కోరారు.

దుగ్గిరాల : లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో గత నెల 31 నుండి రాష్ట్రవ్యాప్తంగా మూడు బస్సు యాత్రలు ప్రజారక్షణ పేరుతో నిర్వహించడం జరిగింది. ఈ నెల 15 తేదీన విజయవాడ నగరంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ దుగ్గిరాల మండలంలో దుగ్గిరాల గ్రామం బోసు బొమ్మ సెంటర్ నుండి ప్రచార యాత్ర ప్రారంభించి ఈమని, చుక్కపల్లి వారి పాలెం, పేరకలపూడి ,చిన్న పాలెం, పెద్దపాలెం, శంగారపురం ,రేవేంద్రం పాడు, తాడిపోయిన వారి పాలెం, తుమ్మపూడి, చిలువూరు, కేఆర్ కొండూరు, మంచికలపూడి గ్రామాలలో ప్రచార నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ దుగ్గిరాల మండల నాయకులు వై. స్టాలిన్, వై. బ్రహ్మేశ్వరరావు, బి. అమ్మిరెడ్డి, ఎన్ .యోగేశ్వరరావు ,యేసు పాదం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు: సిపిఎం ఆధ్వర్యంలో జరిగే 'ప్రజారక్షణ భేరి' బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం రాజధాని ప్రాంతం తుళ్లూరులో ప్రచారజాత ద్వారా విస్తత ప్రచారం నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం భాస్కరయ్య, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం భాగ్యరాజు, వల్లభాపురం వెంకటేశ్వరరావు,డివిజన్ నాయకులు గైరబోయిన నాగేశ్వరరావు,కట్టె పోగు ప్రకాశరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : రాజధాని లోని నిడమర్రు లో సిపిఎం ప్రజారక్షణ బేరి ప్రచార జాతర సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం భాస్కరయ్య, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి ప్రారంభించారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : నవంబర్ 15న విజయవాడలో సిపిఐఎం తలపెట్టిన ప్రజారక్షణ భేరిని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి లక్ష్మణ్ రావు తెలిపారు. ప్రచార కార్యక్రమంలోసిపిఎం కమిటీ సభ్యులు , నాయకులు కె ఆదినారాయణ, రామారావు, యశ్వంత్, నరసింహ పాల్గొన్నారు.

ప్రజాశక్తి, పెదకాకాని రూరల్: విజయవాడలో జరిగే ప్రజా రక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని నంబూరు గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించారు,

చేబ్రోలు: నవంబర్ 15వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడలోని సింగ్ నగర్ జరిగే బహిరంగ సభకు ప్రజల పెద్దఎత్తున రావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చేబ్రోలు మండలంలోని 13 గ్రామాలలో విస్తతంగా ప్రచారం చేసి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి పల్లా ఆదిశేషు, సిపిఎం నాయకులు హనుమంతరావు, చౌడయ్య, పవన్ రెడ్డి, మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరులో


నిడమర్రులో

మంగళగిరిలో

గుంటూరులో ప్రచారం

కాకుమాను ప్రచారంలో మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

మంగళగిరి ప్రచారంలో మాట్లాడుతున్న ఎస్ఎస్ చెంగయ్య

మంగళగిరి మండలం కాజ ప్రచారంలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

తాడేపల్లి మైక్ ప్రచారంలో ప్రసంగిస్తున్న జొన్నా శివశంకర్

తాడికొండ ప్రచారంలో ప్రసంగిస్తున్న అజయ్ కుమార్

పెదకాకానిలో

ప్రత్తిపాడులో

దుగ్గిరాలలో

చేబ్రోలు ప్రచారంలో మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

తెనాలిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న భావన్నారాయణ

విద్యార్థులను ఒత్తిళ్లకు గురి చేస్తున్న విద్యాసంస్థలు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - దాచేపల్లి

కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల తీరుతో విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు నరేంద్రకుమార్ అన్నారు. మండలంలోని ముత్యాలపాడులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా కొన్ని విద్యాసంస్థలు సెలవు రోజుల్లోనూ పాఠశాలలు నిర్వహిస్తున్నాయని, ఫీజులు సైతం అధిక మొత్తంలో వసూలు చేస్తున్నాయని చెప్పారు. చదువు పేరుతో వారు పెట్టే ఒత్తిడి వల్ల విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలూ ఉన్నాయని అన్నారు. సెలవుల్లోనూ తరగతులు నిర్వహించే విద్యా సంస్థలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 15 మందితో ఎస్ఎఫ్ఐ గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అజయ్, కార్యదర్శిగా రాజేష్, ఉపాధ్యక్షులుగా సాగర్, సహాయ కార్యదర్శిగా లక్ష్మణ్ ఎన్నికయ్యారు. సమావేశంలో శ్రీనివాస్, ప్రసాద్, హరి, శ్రీను పాల్గొన్నారు.

ఎన్నికల్లో లబ్ధి కోసమే శంకుస్థాపన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రానున్న ఎన్నికల్లో లబ్ధికోసమే వరికపూడిశెలకు ప్రభుత్వం హడావుడిగా శంకుస్థాపన చేస్తోందని, ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పాలని గిరిజన సంఘం నాయకులు బి.శ్రీనునాయక్ అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించాకే ప్రభుత్వం మేల్కొందన్నారు. ఎన్నికలు వస్తున్నప్పుడల్లా ఏదో ఒక హామీ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని, దీనిపై గిరిజన ప్రాంతాల్లోని వారంతా చైతన్యవంతం కావాలని కోరారు.

పలు కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

ప్రజాశక్తి - అమరావతి

మండల పరిధిలోని నరుకుళ్లపాడుకు చెందిన సీనియర్ పాత్రికేయులు కుర్ర చెంచయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన నేపథ్యంలో ఆ కుటుంబాన్ని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సోమవారం పరామర్శించారు. చెంచయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చెంచయ్యతో అయనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. గ్రామంలోని టిడిపి సీనియర్ నాయకులు చింకా మాధవరావు భార్య వెంకటరత్నం ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్నీ రాజేంద్రప్రసాద్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, రైతులు, సామాన్య ప్రజానీకం అనేక కష్టాలకు గురవుతున్నారని విమర్శించారు. ఆర్థిక ఇబ్బందులతో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నా సిఎం పట్టించుకోవడం లేదని, కనీసం ఆ కుటుంబాలను పరిమర్శించడం లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఆయనవెంట నాయకులు ఎ.శ్రీనివాసరావు, రామకృష్ణ, సుభాని, సిహెచ్.వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మాట్లాడుతున్న డి.శివకుమారి

ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కావూరు పిహెచ్‌సి సమావేశం పట్టణంలోని ఏలూరు సిద్ధయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం నిర్వహించారు. సమావేశానికి సరస్వతి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి డి.శివకుమారి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 27, 28 తేదీల్లో విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేల అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపజేయాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, డైలీవేజ్, కంటిన్జెంట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారికి మట్టి ఖర్చుల కింద రూ.25 వేలు ఇవ్వాలన్నారు. వత్తిలో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి తప్పనిసరిగా ఉద్యోగం అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు మొత్తాన్ని ప్రైవేటీకరించడం వల్ల నిరుద్యోగం పెరిగి కార్మికులకు ఇచ్చే వేతనాలు తగ్గుతున్నాయని, నిరుద్యోగులు పనుల కోసం వలసలు వెళ్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వమూ అమలు చేస్తోదంని, విద్యుత్, ఆర్టీసీ చార్జీలతోపాటు ఇంటి, చెత్త తదితర పన్నులు పెంచుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల కోసం పోరాడుతున్న సిపిఎం ఉద్యమాల్లో స్కీమ్‌వర్కులు భాగస్వామ్యం కావాలని, విజయవాడలో బుధవారం నిర్వహించే ప్రజారక్షణభేరి బహిరంగ సభకు ఆశాలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి కార్మికుల హక్కులను పునరుద్ధరించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని కోరారు. అసంఘటిత రంగ కార్మికులను నమోదు చేసి వారికి పింఛను, సామాజిక భద్రత కల్పించాలన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి.కోమలి, ఉపాధ్యక్షులుగా జె.పరమేశ్వరి, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.రంజాన్‌బి, సహాయ కార్యదర్శిగా ఎస్.సుభాషిణి, కోశాధికారిగా కె.సీతమహాలక్ష్మి, సభ్యులుగా బి.కరుణ, సరస్వతి ఎన్నికయ్యారు. సమావేశంలో యూనియన్ మండల అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి మరియమ్మ, వి.రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'దొంగ ఓట్లపై అప్రమత్తంగా ఉండండి'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చదలవాడ అరవిందబాబు

ఓటరు జాబితా మొత్తం తప్పుల తడకగా ఉందని, దీనిపై బూత్‌ల వారీగా పార్టీ శ్రేణులు దృష్టి పెట్టాలని టిడిపి నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు సూచించారు. నరసరావుపేటలోని టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల సమావేశంలో అరవిందబాబు మాట్లాడుతూ ఓటర్ల మార్పులు, చేర్పులు, తొలగింపుల్లో అనేక లోపాలున్నాయన్నారు. స్థానికంగా లేని వారి పేర్లు కూడా చేర్చారని, వీటిపై తనిఖీ చేసి, లోపాలు జరిగినట్లు అనుమానాలుంటే వెంటనే నమోదు చేయాలని చెప్పారు. ఎన్నికలు ముగిసే వరకు బూత్ కమిటీల కన్వీనర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. అర్హులైన ఓట్లను తొలగిస్తే వెంటనే వారితో దరఖాస్తు చేయించాలన్నారు. జనసేన నాయకులను కలుపుకుని ముందుకు సాగాలన్నారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు బి.విశ్వేశ్వరరావు, నాయకులు ఎ.శ్రీనివాసరావు, డి.శివరామకృష్ణ, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎమ్మెల్యే టపాసులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దీపావళి సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు టపాసులను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందించారు. ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు వేడుకలు చేసుకున్నారు.

జనసేన నియోజకవర్గ సమన్వయకర్తగా వెంకట అప్పారావు నియామకం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావును నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం సోమవారం ప్రకటించింది. నియోజకవర్గంలో టిడిపితో సంప్రదింపులు నిర్వహణ వ్యవహారాలను బొర్రా అప్పారావు చూసుకుంటారని అధిష్టానం వెల్లడించింది. జనసేన-టిడిపి ఉమ్మడి కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని ప్రకటించారు. బొర్రా అప్పారావు నియామకంపై జనసేన నాయకులు హర్షం వ్యక్తంచేశారు.

ఏనుగంత గుంతలు

ప్రమాదకరంగా మారిన ఏనుగుపాలెం రహదారి - తరచూ ప్రమాదాల్లో పోతున్న ప్రాణాలు

ప్రజాశక్తి - వినుకొండ

ప్రధాన రహదారులు గోతులమయమై, ప్రమాదాలకు నిలయంగా మారి జనం ప్రాణాలు పోతున్నా ప్రజాప్రతినిధులు, అధికారుల్లో చలనం కరువైంది. కనీస మరమ్మతులకైనా రహదార్లు నోచుకోవడం లేదు. మండలంలోని వినుకొండ- అద్దంకి రాష్ట్ర హైవే ఏనుగుపాలెం రహదారి గోతుల మయమై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కోటప్ప నగర్, గాంధీనగర్, గోనుగుంట్ల వారి పాలెం, ఏనుగుపాలెం, ఉమ్మడివరం, పిట్టం బండ, చెట్టుపల్లి, గోకనకొండ, నాగులవరం, ప్రకాశం జిల్లా సంఘం, గొర్రెపాడు, కొప్పెరపాడు జాతీయ రహదారి వరకు ఉన్న సుమారు 15 గ్రామాలకు పైగా ప్రజలు నిత్యం ఈ రహదారి నుండి రాకపోకలు సాగిస్తుంటారు. నాలుగేళ్లుగా ఈ రహదారి పెద్దపెద్ద గోతులు ఏర్పడి వాహన చోదకులకు భయపెడుతోంది. ఇప్పటికే పలు ప్రమాదాల్లో కొందరు చనిపోగా, అనేక మంది గాయపడ్డారని, దీనిపై ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని జనం చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటి వరకూ ఈ రహదారిని విస్మరించిన ప్రభుత్వం తాజాగా నిర్మాణానికి టెండర్ పిలవగా కాంట్రాక్టర్లెవరూ ముందుకు రావడం లేదు. పనులు చేస్తే బిల్లు రావనే అభిప్రాయమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు

వినకొండ-అద్దంకి రాష్ట్ర హైవేకు రూ.19 కోట్లు మంజూరయ్యాయి. వినకొండ నుండి ప్రకాశం జిల్లా సంఘం వరకు 21 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి టెండర్ పిలిచాము. సెప్టెంబర్ 25 టెండర్ గడువు వరకు ఎవరు రాకపోవడంతో అక్టోబర్ 24 వరకు టెండర్ ప్రక్రియను పొడిగించాం. టెండర్ ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభిస్తాం.

గోపికృష్ణ, ఆర్ అండ్ బి, డిఇఇ.

ఆదమరిస్తే ప్రాణం పోవడమే..

ఏనుగుపాలెం రోడ్డులో రాత్రివేళ ఆదమరిస్తే అంతే సంగతులు. ఈ రాష్ట్ర రహదారి నాలుగేళ్లగా అధ్వానంగా మారి ప్రాణాలను హరించే రోడ్డుగా మారింది. నడుము లోతు గుంతలతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ దారిలో అధికారులు, ప్రజాప్రతినిధులు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తే జనం బాధ ఎలా ఉందో అర్థమవుతుంది. రోడ్డు నిర్మాణం చేపట్టకున్నా కనీసం గుంతలైనా పూడ్చాలి. లేకుంటే న్యాయపరంగా పోరాడతాం.

దావులూరి వీరాంజనేయులు ఏనుగుపాలెం

రమణారావు, ప్రముఖ న్యాయవాది.

మరమ్మతులకు నోచని తాగునీటి పైపులు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని కృష్ణనగర్, బ్రహ్మానంద పురానికి నీరు సరఫరా అయ్యే మంచినీటి పైపులైన్ పగిలిపోయింది. ఇంజనీరింగ్ అధికారులు వారం నుంచి రిపేర్లు చేయకపోవడంతో సుమారు వెయ్యి కుటుంబాలు మంచినీరు అందక ఇబ్బందులు పడుతున్నాయి. కృష్ణానది పక్కనే ఉన్నా తమకు మంచినీటి కష్టాలు ఏంటంటూ స్థానికులు పెదవి విరుస్తున్నారు. ఈ ప్రాంతంలో బోరు పంపులు కూడా పని చేయకపోవడంతో బిందె మంచినీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. మంచినీటి పైపులు

వారం రోజులుగా కృష్ణనగర్ ప్రాంతంలో నీటికి కటకట

పగిలిపోవడంతో పేదలు మినరల్ వాటర్ తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారం నుంచి ఒక్కో కుటుంబం వందల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చిందని వాపోతున్నారు. విషయం తెలిసిన తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ట్యాంకర్ల ద్వారా నీటిని ఆ ప్రాంతానికి పంపిస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా వస్తున్న నీరు వాడుకోవడానికే సరిపోతున్నాయని చెబు తున్నారు.

పంప్‌హౌస్

ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి : సిపిఎం

నులకపేట సమీపంలో ఉన్న మంచినీటి పథకం ద్వారా సరఫరా అయ్యే నీటి పైపులు పగిలిపోయి వారం రోజుల నుంచి మంచినీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. త్వరితగతిన పైపులైను మరమ్మతులు చేయాలని కోరారు. అప్పటి దాకా ప్రత్యామ్నాయ పద్ధతిలో మంచినీటిని సరఫరా చేయాలని అధికారులను కోరారు.

పక్కన పడేసిన పైప్‌లు

చంద్రమోహన్ మృతికి సంతాపం

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రముఖ సినీనటుడు చంద్రమోహన్ మృతి సినీ పరిశ్రమకు తీరని లోటని ఉండవల్లికి చెందిన సినీ నటులు, దర్శకులు గాదె నాగభూషణం ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. లచ్చి అనే సినిమాలో ఆయనతో కలిసి ఓ ముఖ్యపాత్రలో నటించడం మరిచిపోలేని అనుభూతి అని నాగభూషణం చెప్పారు.

ఆనందోత్సాహాలతో దీపావళి..

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో ఆదివారం దీపావళి పర్వదినాన్ని ప్రజలు ఆనంద ఉత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ల ముంగిళ్ళలో దీపాలు వెలిగించి, బాణాసంచా టపాసులు కాల్చి దీపావళి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ భవనాలను, నివాస గృహాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఇంటి ఆవరణలో, ఇంటి ఎదుట కుటుంబ సభ్యులు దీపావళి బాణాసంచా టపాసులు కాల్చి స్వీట్స్ పంచుకొంటూ హ్యాపీ దీపావళి అంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సవాల మధ్య పండుగ జరుపుకున్నారు. పిల్లలు, యువకులు బాణాసంచా, మందు గుండు సామాగ్రిని కాలుస్తూ కేరింతల కొడుతూ పండుగను జరుపుకున్నారు. పేదల నివసించే ప్రాంతాల్లో మాత్రం పండగ వాతావరణం కనిపించలేదు.

పోస్టల్ విశ్రాంత ఉద్యోగి సాంబశివరావు కన్నుమూత

సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల : పోస్టల్ డిపార్ట్మెంట్ విశ్రాంత ఉద్యోగి, సిఐటియు నాయకులు పండల సాంబశివరావు (75) అనారోగ్యతో సోమవారం కన్నుమూశారు. మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన పండల సాంబశివరావు సిపిఎం పార్టీ సభ్యుడిగా పార్టీ ఆందోళన పిలుపుల్లో పాల్గొనే వాడు. ఉద్యోగరీత్యా పోస్టల్ డిపార్ట్మెంట్ సంఘం సిఐటియులో చురుకైన నాయకుడిగా కొనసాగాడు. రిటైర్మెంట్ అనంతరం కూడా పార్టీ కార్యక్రమాల్లో ప్రజాసంఘాల ఆటల పోటీ కార్యక్రమాల్లో తను ఆరోగ్యం గా ఉన్నంతకాలం పాల్గొనేవారని సిపిఎం నాయకులు తెలిపారు. సాంబశివరావు భౌతికకాయానికి సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, ముసలి పకీరయ్య, వుద్దంటి దుర్గారావు, వల్లభాపురపు సాంబశివరావు, చిట్టేల సీతా రామాంజనేయులు, పులివర్తి ప్రసాద్, కాంద్రు ఆంజనేయులు, పండల ప్రసాదు, గుద్దంటి కృష్ణ, తదితరులు జండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాంబశివరావు కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన సిఎం

ప్రజాశక్తి - మంగళగిరి

నాలుగున్నర సంవత్సరాలు క్రితం అధికారాన్ని చేపట్టిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసిందని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా సోమవారం 21వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శ్రామిక నగర్ లో ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు ప్రవేశపెట్టబోయే పథకాలు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, పట్టణ టిడిపి అధ్యక్షులు దామర్ల రాజు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, 21 వ వార్డు అధ్యక్షులు వంగర రమేష్, పట్టణ తెలుగు యువత కార్యదర్శి గంటా దుర్గాప్రసాద్, చిలకా శ్రీధర్, తదితర నాయకులు పాల్గొన్నారు

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి శాఖ గ్రంథాలయంలో మంగళవారం నుంచి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి ఎస్‌కె నాగూర్‌బాష తెలిపారు. ఈ సందర్భంగా 14వ తేదీ సీనియర్స్ విభాగంలో చిత్రలేఖనం, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, 15వ తేదీన పుస్తక ప్రదర్శన, సబ్ జూనియర్స్ విభాగంలో చిత్రలేఖనం పోటీలు, 16వ తేదీ ప్రముఖుల పాత్రపై చర్చ, దేశభక్తి గీతాలు, 17, 18, 19, 20 తేదీల్లో కూడా వివిధ రకాల పోటీలకు పిల్లలకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 9441113525 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈ నెల 14 నుంచి 20వ తేదీవరకు పొన్నూరులోని శాఖా గ్రంథాలయాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి జి.కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో కార్య క్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. 20న ముగింపు రోజున బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి- మేడికొండూరు : నేటి నుండి 6వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలని జయప్రదం చేయాలని మండలంలోని ప్రజలను గ్రంథాలయ అధికారి పి.సుధారాణి కోరారు. సోమవారం విలేకరుల సమావేశంలో సుధారాణి మాట్లాడుతూ స్థానిక శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలను నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వారోత్సవాల వేడుకల్లో భాగంగా 14న బాలల దినోత్సవం, 16న ప్రముఖుల ఉపన్యాసాలు, 15న పుస్తక ప్రదర్శన,17న వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు,18న క్రీడా పోటీలు, 19న మహిళా సాధికారిత,దిశా చట్టంపై అవగాహనా,20న డిజిటల్ గ్రంథాలయాలపై సెమినార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సుధారాణి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో బహుమతి ప్రధానం జరుగుతుందన్నారు. మండల ప్రజలు బాల బాలికలు విద్యార్థులు పాల్గొనాలని సుధారాణి ఈ విధంగా ప్రజలను కోరారు.

రేపు సామాజిక సాధికార బస్సుయాత్ర

జయప్రదం చేయాలని ఎమ్మెల్యే రోశయ్య పిలుపు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్ర ఈనెల 15వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు పొన్నూరులో జరుగుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తెలిపారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, వైసిపి నాయకులు తదితరులు బస్సు యాత్ర ప్రారంభ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ పొన్నూరులో నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్ర లో నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు , సర్పంచులు ఎంపీటీసీలు , మాజీ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ , ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు అన్నా బత్తుని సదాశివరావు , అంజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ యుద్ధాన్ని వెంటనే ఆపాలి

ప్రజాశక్తి-తాడేపల్లి : పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి పి.వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం తాడేపల్లి నెహ్రూ బొమ్మ సెంటర్‌లో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.రామారావు, ఎం.డాంగే, శ్యామ్, లక్ష్మణ, వర్షిణి, పాల్గొన్నారు.

సిపిఐ నాయకులు ఆంజనేయులు కన్నుమూత

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి లోని గౌతమ బుద్ధా రోడ్ ఆంజనేయస్వామి ఆలయం దగ్గర సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ జలసూత్రం ఆంజనేయులు (75) సంవత్సరములు అనారోగ్యం తో ఆదివారం మతి చెందారు. ఆయన భౌతిక కాయానికి చిన్న కాకాని గ్రామ కార్యదర్శి గౌరీనేని సాంబశివరావు పార్టీ పతాకాన్ని కప్పారు. సిపిఐ నియోజకవర్గా కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, చిన్న కాకాని గ్రామ సీపీఐ మాజీ కార్యదర్శి జుట్రరు శంకరరావు, మాజీ సర్పంచ్ కుక్కమల్ల నాగేశ్వర రావు, పొదిలి మరియదాసు, జలసూత్రం నరసింహారావు, రామినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు స్వీట్లు, టపాసులు పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లిరూరల్

ఏంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం రైల్వే గేట్ సమీపంలో ఉన్న పేదలకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని , ఆది వారం ఉదయం బీసీ సంఘం నాయకులు స్వీట్లు, పిండి వంటలు, టపాసులను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీసీ సంగం మంగళగిరి నియోజకవర్గం అధ్యక్షులు ఉడత శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి, నియోజకవర్గ జాయింట్ సెక్రెటరీ తిరువీధుల కిరణ్, యువజన అధ్యక్షులు ఆలా శివాజీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ధనుంజయ్, ఏ నుముల నరసింహారావు, మధు నాగ దుర్గ, జి జయలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

40 మంది ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన టి ఎన్ టి యు సి యూనియన్‌కు చెందిన, 40 మంది ఆటో డ్రైవర్‌లకు రూ.40 వేలు విలువచేసే యూనిఫామ్‌ను సోమవారం టిడిపి నాయకులు గ్రామంలోని టిడిపి కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన రావు మాట్లాడుతూ టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో ఆటో కార్మికులకు అండగా ఉండేందుకు, కొత్త యూనిఫామ్ ను అందజేసినట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆటో కార్మికులకు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మద్దినేని సుబ్రహ్మణ్యం, తెలుగు యువత నాయకులు షేక్ నాగూర్ వలి, జోరుగా దాసు, వడ్డేశ్వరం అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్‌కు రూ.25వేలు ఆర్థిక సాయం

ఏం టీ ఎం సీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన శుద్ధపల్లి వినోద్ అని ఆటో డ్రైవర్‌కు, జీవనోపాధికై కొత్తగా ఆటో కొనుగోలు చేసి జీవిస్తున్న క్రమంలో, వడ్డేశ్వరం గ్రామ తెలుగుదేశం సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన రావు రూ.25వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

పినాకిని ట్రైన్‌కు లింకు బస్సు ఏర్పాటు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ఆర్టీసి డిపో-2 పరిధిలో నిర్వమించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రయణీకులు తెలిపిన విజ్ఞప్తి మేరకు విజయవాడ నుండి చెన్నై వెళ్లే పినాకిని ఎక్స్‌ప్రెస్ ట్రైన్ లింక్‌బస్సు సర్వీస్ గుంటూరు నుండి తెనాలి రైల్వే స్టేషన్‌కు ఏర్పాటు చేసినట్లు డిఎం షేక్.అబ్దుల్ సలామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు గుంటూరులో 4:40 గంటలకు బయలుదేరి 5:35 నిముషములకు తెనాలి రైల్వేస్టేషన్ చేరుతుందన్నారు. కావునా గుంటూరు, పరిసర ప్రాంత ప్రయాణీకులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

నేడు పెన్షన్ అదాలత్

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని భవిష్యనిధి పెన్షనర్ల వారి ఫిర్యాదులు, దర్యాప్తులు నేరుగా గుంటూరు కృష్ణ నగర్‌లోని భవిష్యనిధి కార్యాలయంలో నేడు ఉదయం 11 గంటలకు జరిగే పెన్షన్ అదాలత్‌లో అందజేయవచ్చన్నారు. కార్యాలయానికి రాలేకపోతే ఆన్‌లైన్ ద్వారా ఈమెయిల్‌గానీ, వాట్సాప్ ద్వారా కూడా ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకూ తెలియజేయ వచ్చన్నారు. ro.guntur@epfindia.gov.in మెయిల్‌కుగానీ, 9494657469 నంబర్‌కు వాట్సాప్ ద్వారాగానీ, 0863-2344106 నంబర్‌కు ఫోన్ చేసిగానీ ఫిర్యాదు చేయొచ్చన్నారు.

నేడు మైనార్టీల నుండి ఫిర్యాదులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీస్ కమిషన్ చైర్మన్, సభ్యులు నవంబర్ 14న మంగళగిరి మెయిన్ రోడ్డులోని ఈద్గా ఎదురుగా ఉన్న కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ విచారణకు అందుబాటులో ఉంటారని సంస్థ చైర్మన్ డాక్టర్ కె. ఇక్బాల్ అ హ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విచారణలో తనతోపాటు వైస్ చైర్మన్ డాక్టర్ ఎ.జాషువా డానియేల్, సభ్యులు సయ్యద్ హిదయతుల్లా, షేక్.సైపుల్లా, జితెందర్ సింగ్‌లు హాజరవుతారన్నారు. కావున మైనార్టీ కేటగిరీ కిందకు వచ్చే ముస్లిమ్‌లు, క్రైస్తవులు, జైనులు, సిక్కులు, పారసీలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్‌కు రాతపూర్వకంగా అందించవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాని కోరారు.

ఎస్ఎస్‌సి పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వ స్టాప్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో జీడీ, సిఆర్‌పిఎఫ్ తదితర విభాగాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి అవసరమైన శిక్షణను రామ్‌కీ ఫౌండేషన్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఉచితంగా అందిస్తున్నట్లు రామ్‌కీ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎంవి రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాయుధ బలగాల నియామకంలో భాగంగా త్వరలో 80వేలకుపైగా కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేస్తుందన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన 18 నుండి 23 ఏళ్లలోపు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు శిక్షణ పొందటానికి అర్హులన్నారు. రామ్‌కీ ఫౌండేషన్ పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించనున్న ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన 600 మంది అభ్యర్థులకు హైదరాబాద్, గుంటూరు (పెదపరిమి)లోని రామ్‌కీ ఫౌండేషన్ నైపుణ్య శిక్షణాకేంద్రాలలో శిక్షణ ఇస్తామన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని కేంద్రాలలో ఈ నెల 26న అర్హత పరీక్ష నిర్వహించి, 29న ఫలితాలు ప్రకటిస్తామని, డిసెంబర్ 2 నుండి శిక్షణ ఉంటుందన్నారు. అర్హత సాధించిన అభ్యర్థులకు శిక్షణతోపాటు, వసతి, భోజనం, స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇస్తామని, పూర్తి సమాచారం కోసం 9703651233, 7337585959 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ నిర్వహ బృందం

నేటి నుంచి బాలల చలనచిత్రోత్సవాలు

ప్రజాశక్తి -తెనాలి

బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం నుంచి ఈనెల 30 వరకు బాలల చలన చిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ నిర్వాహకులు బొల్లిమంత కష్ణ, బి లలితానంద ప్రసాద్ చెప్పారు. స్థానిక గాంధీ నగర్ లోని తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. బుర్రిపాలెం రోడ్డులోని శ్రీ వివేకానంద సెంట్రల్ స్కూల్ ఆవరణలో ఏవీఎస్ ప్రాంగణంలో చలనచిత్ర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాయంత్రం మూడు గంటలకు ప్రారంభమయ్యే చిత్రోత్సవాలలో బాలలకు ఉపయోగపడే వివిధ భాషల చిత్రాలు ప్రదర్శించనున్నట్లు చెప్పారు. చలనచిత్రోత్సవాలు తిలకించేందుకు విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిందిగా కోరారు. చలనచిత్రోత్సవాల ప్రదర్శనను వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రవిపాటి వీరనారాయణ రావు పర్యవేక్షిస్తారన్నారు. సమావేశంలో ఇస్కస్ కార్యదర్శి శ్రీకాంత్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్‌ట్రబుల్ సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న డాక్టర్ హర్షవర్ధన్

గ్యాస్‌ట్రబుల్ సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదని అది భవిష్యత్తులో వివిధ అనారోగ్య సమస్యలకు దారితీస్తుందన్న విషయం గుర్తెరిగి జాగ్రత్తలు వహించాలని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలిజిస్ట్ డాక్టర్ ఎంఎస్ఆర్ హర్షవర్ధన్ అన్నారు. ఆదివారం అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో నిర్వహించిన ఆరోగ్య సభలో డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ ఆరోగ్య సభకు కోఆర్డినేటర్‌గా టి.వి.సాయిరామ్ వ్యవహరించారు. డాక్టర్ హర్షవర్ధన్ గ్యాస్ట్రిక్, పాంక్రియాస్, గాల్‌బ్లాడర్ సమస్యలపై అవగాహన కల్పించారు. సరైన సమయానికి సరైన ఆహారం తీసుకోకుండా, జంక్ ఫుడ్, కూల్‌డ్రింక్స్, మసాలాలు, టీ, దుంపకూర వంటివి ఎక్కువగా తీసుకుంటూ, అధికంగా నొప్పుల బిళ్ళలు వాడటం వల్ల గ్యాస్‌ట్రబుల్ సమస్య వస్తుందన్నారు. గ్యాస్‌ట్రబుల్ ఎక్కువ అయితే అల్సర్‌గా మారి, చివరకు క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందన్నారు. మానసిక వత్తిడి వల్ల కూడా గ్యాస్‌ట్రబుల్ వస్తుందన్నారు. గ్యాస్‌ట్రబుల్ వల్ల ఆకలి మందగించటం, బరువు తగ్గటం కూడా సంభవిస్తుందని అన్నారు. మలబద్ధకం అనేది పొట్టలో ప్రేగుల కదలికలు తగ్గితే సంభవిస్తుందని, షుగర్ వ్యాధి అదుపులో లేకపోవడం, మనం తీసుకునే ఆహారంలో పీచుపదార్ధం లేకున్నా ఈ మలబద్ధకం సమస్య తలెత్తుతున్నాయని చెప్పారు. కావున మనం తినే ఆహారంలో పీచు పదార్ధం ఎక్కువగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. బీరకాయ, సొరకాయ, మొక్కజొన్న, కీరదోస, క్యారెట్ వంటివి మనం తినే ఆహారంలో చేర్చుకుంటే మంచిదన్నారు. ముఖ్యంగా ఎరుపురంగు కూరగాయలలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా లభిస్తాయని, అవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. మిల్లెట్స్‌తో ఇడ్లీ, దోశ వంటివి తయారు చేసుకొని తింటే మంచిదన్నారు.గ్యాస్ సమస్యకు సంబంధించిన మందులు అనవసరంగా వాడితే అజీర్ణ సమస్య ఏర్పడి, మలబద్ధకంకు దారితీస్తుందని తెలిపారు. అనవసరంగా నొప్పుల బిళ్ళలు వాడకూడదని, రోజూ మనం ఎరకమైన్ డైట్ తీసుకుంటే ఈ మలబద్ధకం, గ్యాస్, అజీర్ణ సంబందిత వ్యాధులు రాకుండా ఉంటాయో తెలిపి, మనం రోజులో కనీసం 3 లీటర్లు నీటిని కొంచెం, కొంచెంగా తాగాలని అన్నారు. గాల్‌బ్లాడర్ గురించి మాట్లాడుతూ గాల్‌బ్లాడర్‌లో పసరలాంటి పదార్ధం ఉత్పత్తి జరుగుతుందని, ఈ పదార్ధం మన శరీరంలో వివిధ జీర్ణరసాల పనితీరుకు దోహదం పడుతుందన్నారు. ఒక్కోసారి ఈ పసర నిల్వ అవటం వల్ల రాళ్లుగా తయారవుతాయని, వీటిని శస్త్రచికిత్స ద్వారా తొలగిస్తామని తెలిపారు. పాంక్రియాస్ గురించి మాట్లాడుతూ, మనం తీసుకునే ఆహారం ఆరగటానికి కావాల్సిన ఎంజైమ్ ఉత్పత్తి, మన శరీరంలో చక్కెర శాతాన్ని నియంత్రణ చేసే ఇన్సులిన్ ఈ పాంక్రియాస్‌లో ఉత్పత్తి అవుతుందన్నారు. మద్యపానం, ధూమపానం వల్ల ఈ పాంక్రియాస్ పనితీరు నశించి జీర్ణరసాలు, ఇన్సులిన్ ఉత్పత్తి క్షీణించి మలబద్ధకం, మధుమేహ సమస్యలకు దారి తీస్తుంది తెలిపారు. చివరగా సభ్యులు అడిగిన సందేహాలు నివత్తి చేసి, వారి సమస్యలకు తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. అవగాహన సంస్థ సభ్యులు డాక్టర్ ఎంఎస్ఆర్ హర్షవర్ధన్‌ను సన్మానించారు. సమావేశంలో అవగాహన సంస్థ సీనియర్ సభ్యులు కె.చంద్రశేఖర్‌రావు, వి.సత్యనారాయణ, కోటేశ్వరరావు మాట్లాడారు.

పల్లెజీవన దర్పణం 'బతుకువర్ణం'

పుస్తకావిష్కరణ సభలో డాక్టర్ పాపినేని శివశంకర్

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ శివశంకర్, తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక హోటల్ సింధూరి సమావేశ మందిరంలో బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి రచించిన వచన కవితా సంపుటి 'బతుకువర్ణం' పుస్తకావిష్కరణ సభ జరిగింది. సభకు అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టిపై మమకారం ఉన్నవాడు మనిషిని ప్రేమిస్తాడని, మూలాలు మరువనివాడు మంచి రచయితగా రాణిస్తాడని తెలిపారు. అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేటి కవులు రాసేముందు నిరంతరం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆచార్య ఎన్.వి.కష్ణారావు చేసిన పుస్తక సమీక్షలో కవి అంతరంగాన్ని సాక్షాత్కరించారు. ఆత్మీయ అతిథిలుగా పాల్గొన్న గుంటూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, రమ్యభారతి సంపాదకులు చలపాక ప్రకాష్, కన్యక గ్రూప్ చైర్మన్ కనిగల్లుల కష్ణమోహన్, సోషలిస్ట్ నాయకులు మోదుగుల పాపిరెడ్డి తమ అభినందనలు అందచేశారు. అనంతరం కవి బొమ్ము ఉమామహేశ్వరరెడ్డిని కుటుంబ సభ్యులు, సంఘ సభ్యులు, మిత్రులు ఘనంగా సత్కరించారు. గుంటూరు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.సుభాని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీ వేత్తలు డాక్టర్ భూసురుపల్లి వేంకటేశ్వర్లు, సి. హెచ్.సుశీలమ్మ, వల్లూరు శివప్రసాద్, శ్యామ శివప్రసాద్, నానా, బి. జమదగ్ని, డాక్టర్ గోవిందయ్య, సయ్యద్ జానీబాషా, తాటికోల పద్మావతి, యక్కంటి పద్మావతి, ఎ.వి.కె.సుజాత, బి.వేళాంగినిరాజు, షేక్.మస్తాన్‌బాబు, స్ఫూర్తి సుభాని తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అన్నీ దానాల్లో కంటే అన్నదానం గొప్పదని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు.సోమవారం ఆసుపత్రి ఓ పి వద్ద కాంతిలాల్ వినయక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ప్రతి అమావాస్య సందర్భంగా పేద రోగుల సహాయకులకు భోజనం పెట్టాలని నిర్వాహకులు నిర్ణయించుకున్నట్లు ఆయన చెప్పారు. దాదాపు 300 మందికి పైగా భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఎలాంటి స్వార్ధం లేకుండా దాతలు అన్న దానం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డాక్టరు సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, నరేంద్రర్, మహావీర్, వేణుగోపాల్ శర్మ, రాం అగర్వాల్ పాల్గొన్నారు.

వికలాంగుల ఆశ్రమంలో బోరు నిర్మాణం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గత దశాబ్ద కాలంగా గుంటూరు నగరంలో గోరంట్ల వద్ద ఉన్న మానసిక వికలాంగుల ఆశ్రమ అభివృద్ధికి దాతత్వం గల దాతలు ముందుకు రావడాన్ని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి అభినందించారు. 5 సంవత్సరాల వయసు నుండి 80 సంవత్సరాల వయసుగల మానసిక వికలాంగులు దాదాపు 70 మంది ఈ ఆశ్రమంలో ఉంటున్నారు. నీటి సమస్యను గుర్తించి కొత్తగా బోర్వెల్ వేయించడం జరిగిందని ఈ కర్తవ్య నిర్వహణకు తోడ్పడిన రేమండ్స్ అధినేత అరుణ్ కుమార్, టాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓ.నారాయణరెడ్డి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ రిజిస్టర్ ప్రొఫెసర్ ఎన్.రంగయ్య మరియు ప్రముఖ వ్యాపారవేత్త కుర్నాల వెంకట హరి సతీష్ లకు కతజ్ఞతలు తెలిపారు. పలువురు 70 మందికి నెల మొత్తం సరిపడ సరుకులు, బియ్యం అందించారు.

పిచ్చిమొక్కల్లో అంబేద్కర్ విగ్రహం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని అంజిరెడ్డి కాలనీ సమీపంలో గల ఓ వెంచర్‌లో పిచ్చిమొక్కల్లో అంబేద్కర్ విగ్రహం పడి ఉంది. దీనిపై దళిత సంఘాల భగ్గుమన్నాయి. అంబేద్కర్ విగ్రహానికి అవమానం జరిగిం దంటూ సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. వెంటనే స్పందించిన తాడేపల్లి ఎస్ఐ వినోద్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాన్ని గతంలో ఎక్కడా ప్రతిష్టించలేదని తెలిపారు. ఓ వెంచర్‌కు సంబంధించిన వ్యక్తి విగ్రహాన్ని ప్రతిస్టించడానికి తెచ్చినట్లు తమ దర్యాప్తులో తేలిందన్నారు. ఆ వ్యక్తి ప్రస్తుతం తాడేపల్లిలో లేడని, అలా పడి ఉన్న విగ్రహాపై స్థానికులు పనికి రాని పాత బట్టలు, ఇతర వస్తువులు వేశారని చెప్పారు. అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలు విరిగినట్లు తెలిపారు. విగ్రహాన్ని అక్కడ నుంచి తరలించి తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం ముందు నిలబెట్టారు. ఈ విగ్రహం తరపున ఎవరైనా ఉంటే తీసుకెళ్లవచ్చని సూచించారు. కార్యక్రమంలో బి.అనిల్‌కుమార్, ఎం.ప్రకాష్, జంగాల సాంబశివరావు, బి.రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి ఉద్రిక్తతలు జరగకుండా ఎస్ఐ వినోద్‌కుమార్ తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.